ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 24.04.2025 సమయం.07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ రోజు బీహార్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు.
2. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ భద్రతా వ్యవహారాల సంఘం సమావేశం 1960 సింధు జలాల ఒప్పందం రద్దు లాంటి పలు నిర్ణయాలు తీసుకుంది.
3. పహల్గామ్ ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో ఈరోజు న్యూఢిల్లీలో అఖిలపక్ష సమావేశం జరగనుంది.
4. ఐపీఎల్ టి20 క్రికెట్ లో భాగంగా నిన్న రాత్రి హైదరాబాద్ లో జరిగిన మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ జట్టు- సన్‌రైజర్స్ హైదరాబాద్ పై 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

-------------------

**PM- BIHAR RAIL PROJECT**

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు బీహార్‌లో పర్యటిస్తారు. ఈ సందర్భంగా, ప్రధానమంత్రి 13 వేల 480 కోట్ల

రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసి, వాటిని జాతికి అంకితం చేస్తారు. తన పర్యటనలో భాగంగా నరేంద్ర మోదీ, మధుబనిలో జరిగే కార్యక్రమంలో దృశ్య మాధ్యమం ద్వారా నాలుగు రైళ్లు, మూడు రైలు మార్గాలు, రెండు రైల్ ఓవర్ బ్రిడ్జిలను జెండా ఊపి ప్రారంభిస్తారని ఆకాశవాణి ప్రతినిధి తెలియజేశారు. జైనగర్ నుంచి పట్నా మధ్య నమో భారత్ ర్యాపిడ్ రైలును, ముంబైలోని సహర్సా నుంచి లోకమాన్య తిలక్ టెర్మినస్ మధ్య అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్‌ను ప్రధానమంత్రి జెండా ఊపి ప్రారంభిస్తారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ ఆరీఫ్ మహమ్మద్ ఖాన్, ముఖ్యమంత్రి నితిష్ కుమార్, కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ తదితరులు పాల్గొంటారు.

ఇది దేశంలో రెండవ నమో భారత్ రైలు కాగా, అమృత్ భారత్ మూడవ రైలు సేవ అవుతుందని రైల్వే మంత్రిత్వ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దిలీప్ కుమార్ తెలిపారు. ఆకాశవాణితో మాట్లాడుతూ దిలీప్ కుమార్.... పూర్తిగా ఎయిర్ కండిషన్డ్ నమో భారత్ రైలు మెరుగైన ప్రయాణీకుల సౌకర్యాలను కల్పిస్తూ, అధునాతన భద్రతా వ్యవస్థతో పనిచేస్తుందని తెలియజేశారు.

**---------- దిలీప్ కుమార్ -------------**

**NSD**

---------------------

**PM-PANCHAYATI RAJ DAY**

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు బీహార్‌లోని మధుబని నుంచి దేశవ్యాప్తంగా ఉన్న పంచాయతీరాజ్ సంస్థలు, గ్రామసభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. 1992లో 73వ రాజ్యాంగ సవరణ చట్టం అమల్లోకి వచ్చి, ఈరోజుతో ముప్పై రెండేళ్లు పూర్తయింది. ఈ చట్టం పంచాయతీలకు గ్రామీణ, స్థానిక స్వపరిపాలన సంస్థలుగా రాజ్యాంగ హోదాను కల్పించింది. ఈ దినోత్సవం సందర్భంగా ఈ ఏడాది ప్రభుత్వం నిర్వహించే ప్రధాన జాతీయ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి, గృహనిర్మాణం-పట్టణ వ్యవహారాలు, పెట్రోలియం-సహజ వాయువు, విద్యుత్, రైల్వే, రోడ్డు రవాణా-రహదారుల మంత్రిత్వ శాఖలు.... మొత్తం ఆరు కేంద్ర మంత్రిత్వ శాఖలు పాల్గొంటాయి. ఈ సందర్భంగా ప్రధానమంత్రి, మంత్రిత్వ శాఖలకు చెందిన పలు కీలకమైన మౌలిక వసతులు, సంక్షేమ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి, జాతికి అంకితం చేయనున్నారు. ఇందులో దాదాపు 13 వేల ఐదు వందల కోట్ల రూపాయల విలువైన LPG బాట్లింగ్ ప్లాంట్లు, విద్యుదీకరణ, గృహనిర్మాణం తదితర అభివృద్ధి ప్రాజెక్టులున్నాయి. వీటితో పాటు ప్రధానమంత్రి, ఆరు పంచాయతీలకు ప్రత్యేక విభాగం జాతీయ పంచాయతీ అవార్డులను కూడా ప్రదానం చేస్తారు.

**NSD**

--------------------

**MORN. MEA-CCS**

జమ్మూ కశ్మీర్ లోని పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన నిన్న భద్రతా వ్యవహారాల సంఘం సమావేమైంది.. ఈ సందర్భంగా మంత్రివర్గం, 1960 సింధు జలాల ఒప్పందం రద్దు, అట్టారి ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ ను తక్షణమే మూసివేయడం వంటి పలు నిర్ణయాలు తీసుకుంది. అనంతరం, సమగ్ర భద్రతా పరిస్థితులను సమీక్షించి, అత్యంత అప్రమత్తంగా ఉండాలని అన్ని భద్రతా దళాలను ఆదేశించింది. ఈ సందర్భంగా విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మీడియాతో మాట్లాడుతూ.... SAARC వీసా మినహాయింపు పథకం (SVES) వీసాల కింద పాకిస్తానీ పౌరులను భారత్ లోకి అనుమతించమని, గతంలో జారీచేసిన SVES వీసాలను కూడా రద్దుచేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం SVES వీసా కింద భారత్ లో ఉన్న పాకిస్తాన్ పౌరులు 48 గంటల్లో దేశం విడిచి వెళ్లాలని తెలిపారు. న్యూఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషన్‌లో ఉన్న సైనిక, నావికా, వైమానిక దళ సలహాదారులను భారత్ లో నిషేధించినట్లు పేర్కొంటూ, వారు వారం రోజుల్లో దేశం విడిచి వెళ్లాలని తెలిపారు. అదే విధంగా ఇస్లామాబాద్ లోని హైకమిషన్‌లో ఉన్న భారత త్రివిధ దళాల సలహాదారులను కూడా భారత్ ఉపసంహరించుకుంటున్నట్లు విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు.

**----------- బైట్ విక్రమ్ మిస్త్రీ ------------**

**NSD**

---------------------

**BREAK**

ఆకాశవాణి జాతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

-------------------------------

**MORN. PAHALGAM- ALL PARTY MEETING**

పహల్గామ్ ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో ప్రభుత్వం ఈరోజు న్యూఢిల్లీలో అఖిలపక్ష సమావేశం జరగనుంది. ఈ సమావేశం సాయంత్రం 6 గంటలకు పార్లమెంట్ భవనంలో జరుగుతుందని అధికార వర్గాలు తెలిపాయి.

**NSD**

--------------------

**MORN. UN-PAHALGAM**

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ ఖండించారు. పౌరులపై దాడులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదయోగ్యం కాదని ఆయన ఉద్ఘాటించారు. బాధితులను కోల్పోయిన కుటుంబాలకు గుటెరస్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపినట్లు తన ప్రతినిధి స్టీఫెన్ డుజారిక్ పేర్కొన్నారు.

**NSD**

--------------------

**US VP-CONDEMN**

పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి. వాన్స్ ఖండించారు. నిన్న ఆగ్రాలో మీడియాతో మాట్లాడుతూ.... ఈ విషయంలో భారత్

కు అమెరికా తోడుగా నిలుస్తుందని అన్నారు. ఉగ్రదాడి నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య జరిగిన సంభాషణను జె.డి. వాన్స్ పునరుద్ఘాటించారు. ఈ ఘటనలో మృతి చెందిన వారి పట్ల ఆయన సంతాపం వ్యక్తం చేశారు.

**----------- బైట్ జేడీ వాన్స్ ------------**

**NSD**

---------------------

**AFGHANISTAN-CONDOLENCE**

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని ఆఫ్ఘనిస్తాన్ ఖండించింది. పహల్గామ్ దాడిలో మరణించిన వారి కుటుంబాలకు ఆఫ్ఘన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రగాఢ సానుభూతిని తెలిపింది. ఇలాంటి చర్యలు దేశ భద్రత, స్థిరత్వానికి ముప్పు కలిగిస్తాయని మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

**NSD**

---------------------

**PM-KANPUR-VISIT**

ఈ ఉగ్రదాడి నేపథ్యంలో, ఈరోజు కాన్పూర్‌లో జరగాల్సిన కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ రద్దు చేసుకున్నారు. ఇటీవల జరిగిన ఉగ్రదాడిలో కాన్పూర్ యువకుడు శుభమ్ సహా అనేక మంది ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో, ప్రజల మానసిక స్థితి, మనోభావాలను దృష్టిలో ఉంచుకుని, ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రధానమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

**NSD**

---------------------

**MORN. IPL T20 CRICKET**

ఐపీఎల్ టి20 క్రికెట్ లో భాగంగా నిన్న రాత్రి హైదరాబాద్ లో జరిగిన మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ జట్టు- సన్‌రైజర్స్ హైదరాబాద్ పై 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. సన్‌రైజర్స్ నిర్దేశించిన 144 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ముంబై ఇండియన్స్ 15.4 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి, 146 పరుగులు చేసి విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 143 పరుగులు చేసింది. ముంబై ఇండియన్స్ బౌలర్ ట్రెంట్ బౌల్ట్ 4 వికెట్లు తీసి, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచారు. కాగా ఈరోజు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగే మ్యాచ్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు- రాజస్థాన్ రాయల్స్ జట్లు పోటీ పడతాయి. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది.

**NSD**

---------------------

**2ND YOGASANA CHAMPIONSHIPS**

రెండో ఆసియా యోగాసన ఛాంపియన్‌షిప్ పోటీలు న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో రేపు ప్రారంభం కానున్నాయి. యోగాసన భారత్ నిర్వహిస్తున్న ఈ 3 రోజుల కార్యక్రమం ఈ నెల 27వ తేదీ వరకు కొనసాగుతుంది. 21 ఆసియా దేశాల నుంచి 170 మందికి పైగా అథ్లెట్లు, సాంకేతిక అధికారులు,

జట్టు నిర్వాహకులు, శిక్షకులు పాల్గొంటారు. యోగాసనాన్ని ప్రపంచ క్రీడగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఈ పోటీలను నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా, ప్రపంచ యోగాసన ప్రధాన కార్యదర్శి డాక్టర్ జై బీప్ ఆర్య మాట్లాడుతూ.... యోగాను అంతర్జాతీయ వేదికపై నిలబెట్టింది ప్రధానమంత్రి నరేంద్ర మోదీయేనని, ఇప్పుడు దానికి క్రీడా హోదా లభించిందని అన్నారు. యోగాసన భారత్ అధ్యక్షుడు ఉదిత్ సేథ్ మాట్లాడుతూ.... యోగా మిమ్మల్ని మీతో అనుసంధానం చేస్తుందని, జీవితంలో సమతుల్యతను సృష్టించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు

**NSD**

---------------------

**INDIA-NEPAL**

నేపాల్ ప్రధానమంత్రి కె.పి. శర్మ ఓలితో విద్యుత్, గృహనిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ నిన్న సమావేశమయ్యారు. ఈ సందర్భంగా, పరస్పర సహకారం, ఇంధన రంగ అభివృద్ధితో పాటు, పలు ద్వైపాక్షిక అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు.

**NSD**

---------------------

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

------------------------

**PARAS MP-II 24.04.2025**

**MORN. UN-PAHALGAM**

United Nations Secretary-General Antonio Guterres has strongly condemned the terrorist strike at Pahalgam in Jammu and Kashmir that killed 26 people. He stressed that attacks against civilians are unacceptable, under any circumstances. The Secretary-General's spokesperson Stephane Dujarric said that Mr. Guterres has offered his heartfelt condolences to the bereaved families of the victims. The targeted attack by a front organisation of the Pakistan-based Lashkar-e-Tayyiba (LeT) killed tourists on Tuesday at Pahalgam, a popular tourism spot. <><><>

**CB/IANS/0421**

**PARAS MP-I 24.04.2025**

**MORN. PAHALGAM- ALL PARTY MEETING**

Government has convened an all party meeting in New Delhi today in view of Pahalgam terror attack incident. Sources said, the meeting will take place at Parliament house complex at 6 PM.

**<><>CB/DIWAKER/0407 HRS**

**PARAS MP-II 24.04.2025**

**MORN. IPL T20 CRICKET**

In IPL T20 Cricket, Mumbai Indians defeated hosts Sunrisers Hyderabad by 7 wickets in Hyderabad last night. Mumbai Indians comfortably surpassed the target of 144 runs scoring 146 for three wickets in 15.4 overs. Earlier, put in to bat, Sunrisers Hyderabad posted 143 runs for the loss of 8 wickets in stipulated 20 overs.

For Mumbai Indians, Trent Boult was the most successful bowler who claimed 4 wickets for 26 runs. He was declared player of the match.

Today, hosts Royal Challengers Bengaluru will face Rajasthan Royals at M.Chinnaswamy Stadium. The match is scheduled to begin at 7:30 PM.

<><><>

CB/NET/0405 hrs

**PARAS:MS MP-I 24.04.2025**

**MORN. MEA-CCS**

India has taken series of strong measures following Pahalgam terror attack including suspension of Indus Waters Treaty, 1960 and closing of Integrated Check Post Attari with immediate effect. The Cabinet Committee on Security, CCS reviewed the overall security situation in its meeting at Prime Minister Narendra Modi's residence last evening and directed all forces to maintain high vigil.

Briefing media in New Delhi last night, Foreign Secretary Vikram Misri said that Pakistani nationals will not be permitted to travel to India under the SAARC Visa Exemption Scheme (SVES) visas. He further stated that any SVES visas issued in the past to Pakistani nationals are deemed cancelled. He said that any Pakistani national currently in India under SVES visa has 48 hours to leave India. The Foreign Secretary informed that the Defence/Military, Naval and Air Advisors in the Pakistani High Commission in New Delhi have been declared Persona Non Grata. He emphasized that they have a week to leave India. India will be withdrawing its own Defence/Navy/Air Advisors from the Indian High Commission in Islamabad. Mr Misri stated that these posts in the respective High Commissions are deemed annulled. Five support staff of the Service Advisors will also be withdrawn from both High Commissions.

Foreign Secretary said, the overall strength of the High Commissions will be brought down to 30 from the present 55 through further reductions by 1st May. Mr Misri said, the CCS chaired by Prime Minister Modi was briefed in detail on the terrorist attack that took place on Tuesday in Pahalgam. In the briefing to the CCS, the cross-border linkages of the terrorist attack were brought out. It was noted that this attack came in the wake of the successful holding of elections in Jammu and Kashmir and its steady progress towards economic growth and development. The CCS condemned the attack in the strongest terms and expressed its deepest condolences to the families of the victims and hoped for the early recovery of the injured.

Strong expressions of support and solidarity have been received from many Governments around the world, which have unequivocally condemned this terror attack. The CCS recorded its appreciation for such

sentiments, which reflect zero tolerance for terrorism.

**<><>CB/SUPARNA/0330 HRS**

**PARAS:MS MP-I 24.04.2025**

**PM- BIHAR RAIL PROJECT**

Prime Minister Narendra Modi will visit Bihar today and participate in a programme at Madhubani marking the National Panchayati Raj Day. On the occasion, the Prime Minister will also inaugurate, lay the foundation stone and dedicate to the nation multiple development projects worth over 13 thousand 480 crore rupees. The projects include railways and power sector.

Our correspondent reports that during the visit, Prime Minister will flag off four trains, three rail lines and two rail over bridges through video conferencing during the event at Madhubani.

**(V/C-ANAND KUMAR)**

***The Prime Minister will flag off Namo Bharat Rapid rail between Jaynagar to Patna and Amrit Bharat express between Saharsa to Lokmanya Tilak Terminus in Mumbai. This will be the second Namo Bharat train in the country while the introduction of Amrit Bharat will be the third train service Talking to Akashvani News, Executive Director, Ministry of Railways Dilip Kumar said that the fully air conditioned Namo Bharat train is equipped with improved passengers amenities and advanced security system.***

**(S/B- DILIP KUMAR)**

**https://x.com/airnewsalerts/status/1915083081628917973?s=08**

***During the event, rail lines between Supaul to Pipra, Hasanpur to Bithan and Khagaria-Alauli will also be dedicated to the nation. These projects will improve connectivity and lead to overall socio-economic development of the region. Anand Kumar for Akashvani News, Jaynagar.***

**<><><>ANAND/JAYNAGAR/MAIL/0301 HRS**

**PARAS NP-I**

**23-04-2025**

**PM-PANCHAYATI RAJ DAY**

On the occasion of National Panchayati Raj Day, Prime Minister Narendra Modi will address Panchayati Raj Institutions and Gram Sabhas across the country tomorrow from Madhubani in Bihar. The day will mark thirty-two years of the 73rd Constitutional Amendment Act of 1992, which gave constitutional status to Panchayats as institutions of rural local self-government. This year, the day is being observed as a major national program through a "whole-of-government" approach, involving participation of six Union Ministries. The Ministries include Rural Development, Housing and Urban Affairs, Petroleum and Natural Gas, Power, Railways, and the Ministry of Road Transport and Highways.

On the occasion, Prime Minister Modi is also scheduled to dedicate to the nation and lay the foundation stone for several key infrastructure and welfare projects linked to these ministries. The projects include LPG bottling plants, electrification projects, housing schemes, railway infrastructure, and road development, amounting to nearly 13 thousand 500 crore rupees. Financial assistance under Pradhan Mantri Awas Yojana (Gramin and Urban) and Deendayal Antyodaya Yojana-National Rural Livelihoods Mission will also be disbursed during the program.

Prime Minister Modi will also confer Special Category National Panchayat Awards 2025 to mark the occasion. A total of six panchayats will be awarded, among whom three are led by women. These awards aim to recognize Gram Panchayats and institutions for demonstrating exemplary performance in areas such as climate resilience, fiscal self-reliance, and capacity building.

**<><><>PRIYA/2225**

**SANJIO** **EP-II**
**23.04.2025**
**AFGHANISTAN-CONDOLENCE**

Afghanistan has condemned the terrorist attack in Pahalgam, Jammu and Kashmir. The Afghan Ministry of Foreign Affairs has expressed heartfelt sympathies to the families of those killed in the Pahalgam attack. In a statement, the Ministry said that such acts threaten the security and stability of the region.

**<><><>NET/GK/1943 HRS**

**SANJIO::RZ EP-I**
**23.04.2025**
**PM-KANPUR-VISIT**

Prime Narendra Modi has cancelled the programme scheduled in Kanpur on April 24 in the wake of Pahalgam terror attack where 26 people were gunned down. The PMO said in a statement that in light of the recent terror attack that claimed a number of lives, including that of Shubham- a courageous young son of Kanpur, and keeping in mind the somber mood and sentiments of the people, the event has been cancelled. As a mark of respect, it was considered appropriate to defer any celebratory or formal public engagement in Kanpur during this period of grief.

The Prime Minister was scheduled to visit Kanpur tomorrow to inaugurate and lay the foundation stone for development projects worth over 20,000 crore rupees.

**<><><> OM AWASTHI/ LUCKNOW/ MAIL/ 1920 HRS.**

**SANJIO::RZ EP-II**
**23.04.2025**
**INDIA-NEPAL**

Minister for Power, Housing and Urban Affairs Manohar Lal Khattar paid a courtesy call on Prime Minister of Nepal KP Sharma Oli today. During the meeting held at the Office of the Prime Minister and Council of Ministers at Singha Durbar, various aspects of friendly and cultural relations, development of the energy sector and cooperation between the two neighbouring countries were discussed.

Mr Khattar had made an on-site visit to the Arun-3 hydropower project to take stock of the progress. A Memorandum of Understanding was signed between Powergrid Corporation Limited, a Maharatna CPSE and Nepal Electricity Authority in the presence of the Union Minister Mr Khattar and Nepal's Minister for Energy, Water Resources & Irrigation Deepak Khadka yesterday. This MoU marks a significant step towards forming two joint venture companies in India and Nepal to implement the high-capacity 400 kV double-circuit transmission links from Inaruwa in Nepal to New Purnea in India and from Dododhara in Nepal to Bareilly in India. Dr. Yatindra Dwivedi, Director (Personnel), POWERGRID, and Kamal Acharya, Director, Grid Operation Department, NEA, signed the MoU in the presence

of the Ministers.

**SWETA SINGH/ KATHMANDU/ MAIL/ 1916 HRS.**

**SANJIO::RZ EP-I**
**23.04.2025**
**US VP-CONDEMN**

United States Vice President J.D. Vance condemned the dastardly terrorist attack which took place in Pahalgam yesterday. Talking to media in Agra today, he offered condolences and said that the US would provide whatever assistance it could to India. He reiterated the call between Prime Minister Narendra Modi and US President Donald Trump regarding the horrific terrorist attack. Mr. Vance expressed condolences to the people affected by this terrible terrorist attack.

**<><><> OM AWASTHI/ LUCKNOW/ MAIL/ 1927 HRS.**

**PARAS MP-II 24.04.2025**
**2ND YOGASANA CHAMPIONSHIPS**

The 2nd Asian Yogasana Championships is set to begin at Indira Gandhi Indoor Stadium in New Delhi from tomorrow. The 3-day event by Yogasana Bharat will last till 27th of this month. Over 170 athletes from 21 Asian countries will participate, along with several technical officials and team managers and coaches. The event is part of the government's effort to promote Yogasana as a competitive global sport. World Yogasana's General secretary Dr. Jaydeep Arya said, it is Prime Minister Narendra Modi who established Yoga at international forum and now it has got the status of sport.

**[BYTE - DR. JAYBEEP ARYA -**
**https://x.com/Media_SAI/status/1914981665929367933]**

President of Yogasana Bharat Udit Seth said that Yoga is all about connecting with yourself and it plays important part in creating balance in everyone's life.

**[BYTE - UDIT SETH -**